


# చెత్తకుండీ

-గోదటి లలితా శేఖర్

**రాజారావుకున్న రెండే రెండు కోరికల్లో ఒకటి అతనింటి ఎదురుగా ఉన్న చెత్తకుండీను కొద్దిసేపైనా పరిశుభ్రంగా, ఖాళీగా ఉంటే చూడాలని. ఈ కోరికను రాజారావు ఎవరికీ చెప్పుకోలేదు. ఆఖరుకు భార్యకు కూడా. చెవితే విన్నవాళ్ళు తన్నెలా అర్థం చేసుకుంటారో రాజారావుకు తెలుసు. అయినా రాజారావు కోరికను చంపుకోలేకపోయాడు.**

నెలకో, రెండు నెలలకో మునిసిపాలిటీ ట్రక్కు ఆ వీధికొచ్చిన రోజున రాజారావు సంబరం అంతా ఇంతా కాదు. వీధిలో నిలబడి, మునిసిపాలిటీ సిబ్బంది ముక్కులకు గుడ్డల్ని కట్టుకుని, పార, పలుగు వంటి పనిముట్లతో, చెత్తకుండీను శుభ్రపరిచే ఘట్టాన్ని అరమోడ్పు కళ్ళతో భక్తిగా చూస్తాడు. ఆ రోజు రాజారావు ముఖంలోకి క్రొత్త కళ వచ్చేస్తుంది. అది చూసిన భార్య కాదంబరి భర్త తన పని చేయించుకోవటం వలన కలిగిన మార్పు కామోసు అనుకుంటుంది.

కాని ఆ సంబరం అట్టేసేపు నిలవదు. క్షణాల్లో వీధి ప్రజలు కుండీని చెత్తతో నింపెయ్యటంలో కృతకృత్యులైపోతారు. ఎదురింటి మిసెస్ గుప్తా, ఐదు వాటాల ఇంటి ఓనరు ధనలక్ష్మి, యథాతథంగా రాజారావు భార్య కాదంబరి, ప్రక్క వాటా పశుపతి భార్య పార్వతమ్మ తమ వంతు కృషిని నిర్వర్తిస్తారు,

పగిలిన గాజు ముక్కలు, పళ్ళ తొక్కలు, పాత చెప్పులు, చిత్తు కాగితాలు, చచ్చిన ఎలుకల కళేబరాలు, పాత గోనెలు, ప్లాస్టిక్ సంచులు, చేప, కోడి మొదలగు జీవాల అవశేషాలు పాతగుడ్డలతో నిండి యథాస్థితికి వచ్చేసిన చెత్తకుండీని చూస్తూ రాజారావు గాఢంగా నిట్టూరుస్తాడు.

ఇటీవల కాలంలో ప్రభుత్వోద్యోగానికి రిటైర్మెంటు పుచ్చుకున్న రాజారావు వరండాపై వాలుకుర్చీని ఆశ్రయించి, ప్రశాంతంగా, నిమ్మళంగా, నిశ్శబ్దంగా జీవించాలనుకోవడం అతనికున్న రెండే రెండు కోరికల్లో రెండవది. కానీ ఈ రెండు కోరికలు తీరని కోరికలై రాజారావును బాధిస్తున్నాయి.



## తమిళ స్టైల్ రాణి

**త**మిళనాడు అభిమానులే డిఫరెంట్. వాళ్లకి ఎవరు ఎప్పుడు నచ్చుతారో వాళ్ళకే తెలీదు. ఆ మధ్య కుష్బూని అందలం ఎక్కించి గుడి కట్టేరా! ఆనక చిటుక్కున కోపం వచ్చి ఆ గుడి కాస్త పగలగొట్టారు. ఇప్పుడు రమ్యకృష్ణ – 'వడయప్పా'లో నటనకి ఆకాశానికెత్తేస్తున్నారు. అక్కడితో ఆగలేదు. హఠాత్తుగా తమిళనాట రమ్య అభిమాన సంఘాలు వెలిశాయి. వారంతా కలిసి రమ్యకృష్ణకి 'స్టైల్ రాణి' అని ఓ బిరుదు కూడా ఇచ్చేశారు. దీనికి పోటీయా అన్నట్టు కుష్బూ, సిమ్రాన్‌ని 'కాదల్ ఇళవరసి' అని ఏకంగా తమిళంలోనే పొగిడేసిందట. ఆ ఆనందంతో సిమ్రాన్ తన ఫ్రెండ్స్ అందరికీ పెద్ద పార్టీ ఇచ్చేసి ఏకంగా తమిళం నేర్చుకోవడంలో బిజీ అయిపోయింది. సిమ్రాన్ తమిళ నెంబర్‌వన్ అంటూ తీర్మానం చేసేశారుట.

పిల్లలిద్దరూ స్థిరపడటంతో రాజారావుకు సంసార బాధలేవీ లేవనే చెప్పుకోవచ్చును. ఆ రకంగా అందరూ అతన్ని అదృష్టవంతుడంటారు. కానీ రాజారావు అలా అనుకోవటం లేదు. స్వతహా మితభాషి, మొహమాటస్థుడు కావటం చేత, ది ఆర్ట్ ఆఫ్ లిజనింగ్ తెలిసిన వ్యక్తిగా, వినయశీలిగా, శాంతస్వభావునిగా, పదుగురి ప్రశంసలందుకున్న కారణం చేత అతని మెదడు పలు రకాల ధ్వనులకు, రోదనలకు నిలయమై పోయింది.

'ఏమండీ!' భార్య పిలుపుతో చెత్తకుండీ మీంచి దృష్టి మరల్చి ఏమిటన్నట్టు చూశాడు రాజారావు.

''నిన్ననే కూరలయిపోయాయని చెప్పాను, జ్ఞాపకముందా? ఈ పూటన్నా తీసుకు రాకపోతే ఏం పెట్టి వండను నా తలకాయ? బయలు దేరుతున్నారా? దోసకాయలు, సొరకాయలు వద్దు. బీరకాయలు తీసుకురండి. పచ్చిమిర్చి కేజీలు తీసుకురాకండి పండి ఛస్తున్నాయి. ఆకుకూరలు కట్ట రూపాయేనట పార్వతమ్మ చెప్పింది. ప్రక్కింటాయన ఇరవైకే సంచి నిండా కూరలు తెస్తాడు. యాభై తగలేస్తారు గానీ బుట్ట నిండదు. పోనీ చంటి వాడిని తోడు తీసుకెడతారా?'' అడిగింది కాదంబరి.

''అమ్మమ్మా! ఈపద్యం అప్పగించుకోవూ?'' మనవడు పిలిచాడు.

''మీ తాతయ్యున్నారుగా వెళ్ళు'' కసిరింది కాదంబరి.

''తాతయ్య సరిగా వినిపించుకోడూ, చెత్తకుండీ వేపే చూస్తుంటాడూ'' మనవడు గారంగా దీర్ఘం తీశాడు.

''చూశారా? వాడిక్కూడా మీ సంగతి తెలిసిపోయింది. రిటైర్ అయితే మాత్రం అంతా మీలానే ఉంటారా? మా బావ లేడూ? మీకంటే నాలుగేళ్ళ ముందే రిటైర్ అయ్యాడు. ఇప్పటికీ ఎంత ఉత్సాహమో. గుళ్ళూ, గోపురాలు కట్టిస్తాడు. పెళ్ళి సంబంధాలు కుదురుస్తాడు. భగవత్ గీత పారాయణం చేస్తాడు. క్లబ్బు కెడతాడు. వ్యాయామం చేస్తాడు. ఇంట్లో అవసరాలు వెయ్యి కళ్ళ కనిపెట్టుకుంటాడు. వింటున్నారా? నాకవతల వంట కాలస్యమవుతోంది. కూరలు నన్నెళ్ళి తెచ్చుకోమంటారా?''

కాదంబరి అరుపుతో రాజారావు సంచి అందుకుని చొక్కా తగిలించి చెప్పుల్లో కాళ్ళుంచాడు.

''కూరలకేనా రాజారావు గారూ? వెదకబోయిన తీగ కాలికి తగలటమంటే ఇదే మరి.'' ప్రక్కింటి పశుపతి చేతుల్లో సంచీలతో ప్రత్యక్షమయ్యాడు.

''అదేమిటి ఒక్క సంచి తెస్తున్నారూ? ఉల్లిపాయలకు మరోటి తెచ్చుకోరూ?'' అన్నాడు పశుపతి.

ప్రక్కింటాయన ముందు చూపుకు కాదంబరి మురిసి ''ఇదిగోండన్నయ్య గారూ అంత శ్రద్ధే వుంటే అనుకునేందుకేముంది?'' అంటూ సంచి పట్టుకొచ్చింది.

ఇరువురూ బస్‌స్టాపుదాకా నడిచారు. చెత్తకుండీని సమీపిస్తూనే పశుపతి రుమాలుతో ముక్కు మూసుకున్నాడు.

''అబ్బబ్బ మనుషులీమధ్య మరీ చెత్త పెంచేస్తున్నారండీ. మీకు కంపు కొట్టడం లేదా?'' అన్నాడు రుమాలు తీయకుండా.

రాజారావు చిన్నగా నవ్వాడు.

''రాజారావు గారూ! ఇంటి ముందు ఆ వేప చెట్టెందుకండీ? మూడు కాలాల్లోనూ ఏవోటి రాలుస్తూనే ఉంటుంది. చక్కగా చెట్లు కొట్టించేసి రెండు గదులు వేస్తిరా అధమం మూడు వేల వరకూ అద్దెలొస్తాయి. అలా కాదుటండీ మా తోడల్లుడు మేడ కట్టింది? ఎలాగైనా వాడిది లిటిగేంటు బుర్రండీ.''

సిటీ బస్ వచ్చింది. రాజారావు ఎక్కేశాడు. పశుపతి ప్రక్క సీట్లో కూర్చుని రాజారావు కర్ణభేరి గుండా మెదడుకు ఆర్థిక శాస్త్రంలోని చిట్కాలను వాయి, వాయిగా అందజేస్తున్నాడు. బస్సు హోరుతో పశుపతి స్వరం పోటీ పడుతోంది. రాజారావు తల కుడిప్రక్కకు ఒరగేసుకూర్చున్నాడు.

రాజారావు ఇంటికొచ్చేసరికి కాదంబరి పెదనాన్న కామేశం గారు వచ్చారు. వయసు డెబ్బై దాటినా ఇనప గుండులా ఘనంగా వుండే మావ గారిని చూస్తూ ''ఎప్పుడొచ్చారు?'' హీన స్వరంతో అడిగాడు రాజారావు.

''రావోయ్ అల్లుడా. ఇంతసేపూ కూరలకే? ఏం తెచ్చావేమిటి?'' అని సంచి అందుకుని గుమ్మరించాడు.

''అయ్యో! ఈ నాలుగు కూరలకేనా అంత దూరం వెళ్ళొచ్చింది? పెరట్లో ఆకుకూరల మడులు వేసుకోరాదా? దొండ పందిరి లేని ఇల్లేం ఇల్లు? అమ్మాయీ నిమ్మమొక్క వేసుకోవే అని పదేళ్ళుగా పోరుతున్నాను విన్నారా?

కూర్చోవయ్యా! అలా నిలబడే ఉన్నావేమిటి? సరే రిటైరుమెంటు పుచ్చేసుకున్నావు ఏమిటి కాలక్షేపం? దగ్గరలో గుడి, గోపురం ఏమీలేవా? ఇక వానప్రస్థం అనుకో. దైవం, ధ్యానంతో గడపాల్సిన రోజులు నాయినా మనవి.

అమ్మాయ్! అల్లుడికీ, నాకూ వేడిగా కాఫీ ఇయ్యి. పెద్ద వాడిని చెపుతున్నాను. నాయినా గడిచిందంతా లౌకికం. గడపాల్సిందంతా పారమార్థికం. అదే రేపు ఊర్ధ్వ లోకాలలో మనకు దక్కే పుణ్యం అనే బ్యాంక్ బేలెన్స్'' అంటూ వేలెత్తి పైకి చూపించారు కామేశం గారు.

రాజారావు తల ఎడమ వైపు ఒరగేసుకూర్చున్నాడు. కాదంబరి ఇరువురకూ టిఫెన్ ప్లేట్లు అందించింది. 'అమ్మాయ్ మొన్న శంకర మఠంలో

గండ భేరుండం గారు చేసిన ఆధ్యాత్మిక ప్రవచనం విని తీరవలసిందే. మీరిరువురూ సంసార లంప టాలు తగ్గించుకుని ఆముష్మిక చింతనాపరులు కావాలి మరి'' అన్నాడు కామేశం గారు.

''అవును పెద నాన్నా నేనూ, అదే అనుకుం టాను. ఈయన కసలు ఆ ధ్యాసే ఉండదు'' అంది కాదంబరి నిట్టూరుస్తూ.

''అలా అయితే ఎలా మరి? అమ్మాయీ అల్లు డు తెచ్చిన వంకాయలు కాస్త గింజపట్టినట్టున్నాయ్. కూర బావోదు. పచ్చడి చెయ్యి'' అంటూ స్నానానికి లేచాడు కామేశం గారు.

కూతురు దగ్గర వారం రోజులుండి కాదంబరికి వంటల్లో రుచుల గురించి, రాజారావుకు ఆధ్యా త్మిక జీవన విధానం గురించీ, వివిధ రీతులలో విశదీ కరించి మరీ వెళ్ళారు కామేశం గారు.

కామేశం ఆటో వీధి మలుపు తిరగ్గానే, రాజా రావుకు పాలుపోసే పాపారావు డబ్బుకోసం వచ్చి, గేదెలు, పాలు, పెట్టుబడులు, గడ్డి, పేడ, ట్రాన్స్‌పోర్ట్ సమస్యలు మున్నగు అనేక విషయాలు చెప్పి రాజా రావుకు ప్రాపంచక జ్ఞానాన్ని కలుగజేశాడు.

మధ్యాహ్నం భోజనానంతరం రాజారావు స్థానం మంచం మీదికి మారటంతో వరండాపై సంపూర్ణ మైన ఆధిపత్యాన్ని కైవసం చేసుకుంది కాదంబరి. పార్వతమ్మ, సత్యవతి, కాంతమ్మ మున్నగు వారు వరండాను వేదికగా చేసుకుని, పెళ్ళిళ్ళు, ఆచార వ్యవ హారాలు, పురుళ్ళు, ఊరగాయలు, చీరలు, కీళ్ళ బాధలు, పని వాళ్ళ సమస్యలు మొదలగు అంశాలపై సలహా సంప్రతింపులు నిర్వహించారు.

రాజారావు తలమీద అరడజను పెట్టెలతో అవ లీలగా నడిచిపోయే రైల్వే పోర్టరులా, నెత్తిమీద నీళ్ళ చెంబుతో అభినయ కౌశలాన్ని ప్రదర్శించే నర్తకిలా, తలమీద నలుగుర్ని నిలబెట్టిన రష్యన్ సర్కస్ కళా కారుడిలా గొప్ప బాలెన్స్ ప్రదర్శిస్తున్నాడు.

●●●

మునిసిపాలిటీ సిబ్బంది సమ్మె చేస్తున్న కారణం గా చెత్తకుండీ నిండి, పార్క్ వీధంతా చెత్త కుండీగా వ్యాపించి పోయింది. కుండీలో రసాయనిక చర్య తీవ్ర స్థాయిలో జరిగిపోతోంది. తత్సంబంధిత దివ్య గంధాలు మూడు వీధులదాకా విస్తరించి పోయా యి. వారం గడచింది. ట్రాఫిక్ ప్రక్క వీధులమ్మట మళ్ళింది. ఇళ్ళలోని వారు తలుపులూ, కిటికీలు బిడాయించారు. ఇంత జరిగినా రాజారావు స్థల మార్పిడి చేసుకోలేదు. ఎప్పటిలా చెత్తకుండీనే చూస్తూ కూర్చున్నాడు. అలా చూస్తున్న రాజా రావుకు చెత్తకుండీతో గొప్ప ఐక్యతా భావం సిద్ధిం చింది. తాను చెత్తకుండీ కంటే ఏమాత్రం భిన్నం కాదనీ, చెత్తకుండీయే తానుగా అనుభూతి కలి గింది. చూస్తుండగానే, దుర్వాసనలు, విష వాయు వులు చెత్తకుండీ నుండిగాక తన కళ్ళనుండి, ముక్కు ద్వారా వస్తున్నట్టు గ్రహించాడు రాజారావు. విష వాసనలు నీటిగుండా శబ్ద రూపేణా బహిర్గతం కావటం ప్రారంభమైంది.

''ఏమండీ! పెదనాన్న మనుమడి పెళ్ళి శుభలేఖ చూశాడుగా వెళ్ళకపోతే బాగుండదు. పైగా ఈ చెత్త కుండీ కంపు భరించలేక పోతున్నాము. రెండు రోజులు వెళ్ళొద్దామండి'' అంది కాదంబరి.

''తప్పక వెళ్ళాలి మరి. ఈ రాత్రికి బయలు దేరుదామా? లేక ఉదయాన్నంటావా? నా మందు లు పెట్టటం మరిచేవు. వెడుతూ చంటి వాడిని అమ్మాయి దగ్గర విడుద్దాం అంటూ శెలవలిచ్చారు గా. అన్నట్టు ఊరగాయలింకా పెట్టలేదుగా. వచ్చాక పెడతావా? లేక పెట్టి వెడతావా? కాయేం పెడతావు? పెద్ద రసాలా? చిన్న రసాలా? లేక తెల్ల గులాబీలా? నాటు అన్నిటి కంటే శ్రేష్టం. మరకతపీట అటక మీంచి దించనా? అబ్బాయికి చెల్లపావకాయ, అమ్మాయికి పెసరావకాయ, నాకు ఉల్లావకాయ, నీకు ఉత్తావకాయ పెట్టాలి మరి'' అంటూ ప్రవా హంలా మాట్లాడుతున్న భర్తను అయోమయంగా చూసింది కాదంబరి.

ఆ రాత్రి పదకొండు దాటినా పశుపతిని విడిచి పెట్ట లేదు రాజారావు. అతనికి అర్థశాస్త్రం, రాజ నీతిశాస్త్రం, పౌరశాస్త్రం మొదలగు విషయాలు కూలంకషంగా వివరించాడు.

●●●

రాజారావు దంపతులు అనుకున్నట్టుగా కామే శం గారింట్లో శుభకార్యానికి హాజరయ్యారు. రాజా రావు మామగార్కి పాదాభివందనం గావించి, హృద యానికి హత్తుకుని పెళ్ళి పందిట్లో ఒక మూలగా ఆసనాన్ని అధిష్టింపచేసి, అతనికి నోరు తెరిచే అవకాశమివ్వకుండా ఏకబిగిన ఆధ్యాత్మిక ప్రసంగం గావించి అరిషడ్వర్గాల గురించి, ముక్తి, మోక్షం, భక్తి మొదలైన అంశాలను వివిధ రీతులలో విశదీకరించి, కామేశాన్ని సంభ్రమాశ్చర్యాలలో ముంచేశాడు. రాజారావు అక్కడున్న మూడు రోజుల్లోనూ సమ య, సందర్భాల పట్టింపు లేకుండా, బహిర్భూమిని సయితం విడిచిపెట్టకుండా గళాన్ని జలపాతంలా ఉరికించి, పురాణాల ప్రాశస్త్యాన్ని, వేదాల గూఢా ర్థాన్ని, భారతీయ తత్వానికి, విజ్ఞాన శాస్త్రాలకూ వుండే సారూప్య, సాదృశ్యాలకు అర్థ వివరణ ఇచ్చి విశ్లేషించాడు. ఒకటేమిటి రాజారావు వాక్ఝురిలో వాస్తుశాస్త్రం, భౌతికశాస్త్రం, జ్యోతిర్‌శాస్త్రం, పాక శాస్త్రం ఇలా వివిధ శాస్త్రాలు చోటు చేసుకున్నాయి. బస్సు ఎక్కే చివరి ఘడియను కూడా రాజారావు సద్వినియోగ పరచుకున్నాడు.

బస్సు ఊళ్ళోకొచ్చేసరికి రాజారావు ముఖం లోకి కొత్త కళ వచ్చేసింది. మనిషి భారరహిత స్థితికి లోనైనట్టుగా నడుస్తున్నాడు.

ఆటో గుమ్మం ముందు నిలిచింది. రాజారావు దృష్టి చెత్తకుండీపై నిలిచింది. సిబ్బంది సమ్మె విర మణ చేశారులా వుంది. చెత్తకుండీ, పరిసరాలు పరి శుభ్రంగా వున్నాయి. బ్లీచింగ్, డిడిటి పౌడర్లు చల్లి, శుభ్రంగా వూడ్చిన వీధిలోంచి ఇంట్లోకి నడిచాడు రాజారావు. ★

## సిగ్గా? కోపమా?

**మొ**న్నటికి మొన్న అజయ్ దేవగన్‌ని కౌంగున కట్టేసుకున్న కాజోల్ అజయ్ ఎక్కడ షూటింగ్‌కి వెళ్ళినా తగదునమ్మా అని బయల్దేరటం ఆరంభిం చిందా? అజయ్ సొంత కుంపటిపై తీసిన సినిమా 'దిల్ క్యా కరే' ఆడియో రిలీజ్ ప్రోగ్రాంలో ఫొటోకి ఫోజివ్వమంటే కాదు పొమ్మందిట. మార్కెట్ వాళ్ళ ముందు అలా చేయడం అజయ్‌ని ఇరుకులో పెట్టి నట్టయింది. అజయ్ దేవగన్ బలవంతం మీద ఓ రెండు ఫోజు లిచ్చిందట. ఇంకా ఫొటోలు తీసేవారే. కానీ అలా చేస్తే ఇంటికెళ్ళి పోతానని బెదిరించిందట. దెబ్బకి అజయ్ జడుసుకున్నాడులా ఉంది. ఇంతకీ కాజోల్ విచిత్ర ప్రవర్తనకి కారణం 'సిగ్గా' లేక 'కోప మా?' లేక...

